నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

గురుకులాల దుస్థితిపై బీఆర్ఎస్ నిరసన

ధర్మారం,నవంబర్ 30: మల్లాపూర్ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల విద్యాలయాన్ని సందర్శించేందుకు వెళ్లిన బీఆర్ ఎస్ నాయకులను కళాశాల ప్రిన్సిపాల్ దేవసేన అనుమతి లేదని నిరాకరించారు. అలాగే గురుకుల విద్యాలయం సందర్శనకు వెళ్తుండగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను పోలీసులు అడ్డుకోవంపై నిరసన వ్యక్తం చేశారు. కరీంనగర్– రాయపట్నం రహదారిపై పార్టీ శ్రేణులు రాస్తారోకో చేశారు. ఎస్ఐ లక్ష్మణ్ వారిని సముదాయించి ఆందోళన విరమింజేశారు.

కొప్పులను అడ్డుకోవడం అమానుషం..

మల్లాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాన్ని సందర్శనకు రాకుండా మార్గమధ్యంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను పోలీసులు అడ్డుకోవడాన్ని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్, నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో అప్పటి సీఎం కేసీఆర్ గురుకుల విద్యాలయాల సంఖ్య పెంచి పేద విద్యార్థులకు ఎన్నో అధునాతన సౌకర్యాలు కల్పించారని గుర్తు చేశారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నదని విమర్శించారు. కార్యక్రమంలో నంది మేడారం సింగిల్ విండో చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు పూస్కురు జితేందర్ రావు, ఏఎంసీ మాజీ చైర్మన్లు గుర్రం మోహన్ రెడ్డి, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీటీసీలు మిట్ట తిరుపతి, దాడి సదయ్య, భూక్యా సరిత రాజునాయక్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కూరపాటి శ్రీనివాస్, నాయకులు దేవి నళినీకాంత్, అజ్మీరా మల్లేశ్ నాయక్, గుజ్జేటి కనకలక్ష్మి, ఎండి రఫీ, పాకాల రాజయ్య, ఆవుల లత, గంధం రవీందర్, గంధం నారాయణ, ఆవుల శ్రీనివాస్, కొత్త మోహన్, అజ్మీరా తిరుపతి నాయక్, ఆవుల వేణుగోపాల్, గడ్డం శ్రీనివాస్, గుమ్మడి శ్రీనివాస్, నీలం నర్సయ్య పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT PEDDAPALLI
EA No. 234 of 2015
In
EP. No 11 Of 2015
Between:
Degala Lingaiah S/0. Mallaiah, Age: 71 years, Occ: Retd. Employee, R/o. Kannala V/o. Palakurthi Mandal, Peddapali district
____________Patitioner/D.Hr.
//AND//
Smt. Arugonda Kamalabai (Died)
1.Smt. Kasanagottu Aruna W/o. Chandramouli, Age: 63 years, Occ: Household, R/o. H-No: 8-5-30, Laxminagar, Karimnagar, Present residing at H-No: 16-4-1131, Shiva Nagar, Geeranajipet, Warangal.
2.Sri. Arugonda Rammurthy S/o, late Vaikuntam, R/o. H-No: 3-2-93, Paida Bazar, Peddapalli.
3.Sri. Arugonda Ramohan S/o late vaikuntam, R/o H.No. 3-2-93, Paida Bazar,Peddapalli.
____________Respondents/J.Dr
Whereas the above Petitioner/D.Hr has filed the above petition against you all. In spite of several notices you are avoiding to receive the same. Finally the Hon'ble Court pleased to ordered to publish the Notices in "Namasthe Telangana" Daily News paper in Peddapalli, Karimnagar & Warangal district edition. The above case is posted on 18-12-2024 at 10:30 am for your appearance. If any interested persons have any objections or claims may file before the Hon'ble Court personally or with pleader. If any objections not received on the day of appearance the matter will be decided as ex-parte.
[BY ORDER OF THE HON'BLE SENIOR CIVIL JUDGE PEDDAPALLI]
Dt: 20-11-2024
Sd/- **T. HANMAN SINGH**
Advocate & Notary
Peddapalli.Cell: 9849098594

నేడు జిల్లాకు మంత్రి ఉత్తమ్

పెద్దపల్లి, నవంబర్30(నమస్తే తెలంగాణ): ఈనెల 4న జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించేందుకు రాష్ట్ర ఇరిగేషన్, సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రానున్నారు. ఆదివారం మధ్యాహ్నం 1. 20 గంటలకు ప్రత్యేక హెలికాప్టర్లో పెద్దపల్లికి చేరుకోనున్న మంత్రి .. పెద్దపల్లి కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఇరిగేషన్, పౌర సరఫరాల శాఖల ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధికారులతో సమీక్షించనున్నారు. తదనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే సభాస్థలి వద్ద ఏర్పాట్లను పరిశీలించనున్నారు. తిరిగి సాయంత్రం ఐదు గంటలకు ఆయన హైదరాబాద్‌కు వెళ్లనున్నారు.

కార్మికులకు వేధింపులు

యైటింక్లయిన్‌కాలనీ, నవంబర్ 30: ఆర్జీ–2 ఏరియా ఓసీపీ–3లో కార్మికులను కొద్ది రోజులుగా అధికారులు ఉత్పత్తి పేరుతో వేధింపులకు గురి చేస్తున్నారని సీఐటీయూ బ్రాంచి సెక్రటరీ కుంట ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. ఈమేరకు శనివారం ప్రాజెక్టు మేనేజర్ భరత్‌కుమార్‌కు వినతి పత్రం అందజే శా రు. ఉత్పత్తి పేరుతో కృషి భవన్‌లో కార్మి కులను ఉత్పత్తి పేరుతో ప్రశాంతత లేకుం డా క్యాంటీన్ సదుపాయాలు ఉపయోగించు కోకుండా మిషనరీ దగ్గరకు వెళ్లిన తర్వాత మిషనరీ చెక్ చేసుకోవడానికి కూడా సమయం ఇవ్వకుండా వేధిస్తున్నారని తెలిపారు. దీని వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. కార్మికులను మానసిక ఒత్తిళ్లకు గురి చేయడం విరమించుకోవాలని కోరారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★**Erpula Jayaprada D/o. Erpula Yellaiah,** (before marriage) H.No: 2-6-24, Sanjeevaiah Nagar, Sircilla Town & Mandal, Rajanna Sircilla. my Name was changed to **DASARI SANJANA, W/o. DASARI PRAVEEN KUMAR** (after marriage)
NTK-000

★**Manchala Vidya D/o. Manchala Anjaiah** (before marriage) H.No: 12-10-98, Pragathi nagar, Sircilla Town & Mandal, Rajanna Sircilla. my Name was changed to **CHIDURA LAVANYA, W/o. RAM PRASAD** (after marriage)
NTK-0000

★**Guguloth Gadhar S/o. Vittal,** my wife Name **Guguloth Padma (old name)** H.No: 5-116/5, Badi Thanda, mandal Rudrangi, Rajanna Sircilla Dist. my wife Name was changed to **GUGULOTH RAJITHA** New Name)
NTK-0000

BUSINESS OFFER

★**బియ్యం, ధాన్యం, వడ్లు టన్నులు టన్నులు** కొంటాం. మాది అతి పెద్ద రైస్ ఎక్స్‌పోర్ట్ బిజినెస్. ధాన్యం, రైస్ వ్యాపారస్తులు & ఆల్ ఫుడ్ ఐటమ్స్ అమ్మేవారు, రైస్ మిల్లర్లు, మీడియేటర్స్, ఈ బిజినెస్‌లో పెట్టుబడి పెట్టే పార్టనర్స్ డైరెక్ట్: 8008251356.
NT-339341-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

అన్ని వర్గాలను మోసం చేస్తున్న కాంగ్రెస్

- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మాట్లాడుతున్న మంథని మాజీ ఎమ్మెల్యే: పుట్ట మధూకర్

ముత్తారం, నవంబర్ 30: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు అమలుకు సాధ్యం కాని ఎన్నో హామీలు ఇచ్చి, గద్దెనెక్కాక అన్ని వర్గాలను మోసం చేస్తున్నదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో యువ వికాసం పేరుతో విద్యార్థులను కాంగ్రెస్ పార్టీ దగా చేసిందని మండిపడ్డారు. నవంబర్ 14 నుంచి డిసెంబర్ 9 వరకు ఆయన నిర్వహిస్తున్న కాంగ్రెస్ ప్రజా వంచన కార్యక్రమంలో భాగంగా శనివారం ముత్తారంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. యువ వికాసం పేరుతో ఐదు లక్షల విద్యా భరోసా కార్డులు ఇస్తామని, ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ ఎటు పోయిందని ప్రశ్నించారు. రూ. 5 లక్షలు కాదు రూ5 కూడా ఇవ్వకుండా కాంగ్రెస్ పాలకులు సంబురాలు ఎందుకు చేసుకుంటున్నారని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి ఏడాది కాలంలోప్రజలకు ఏం చేశారని విజయోత్సవాలు చేసుకుంటున్నారో సమాధానం చెప్పాలన్నారు. మేనిఫెస్టో కమిటీ చైర్మన్‌గా 420 హామీలకు రూపకల్పన చేశామని గొప్పలు చెప్పుకునే మంథని ఎమ్మెల్యే తన నియోజకవర్గంలో ఏ ఒక్క పథకం అమలు చేయలేదని అ న్నారు. రాష్ట్రంలో ఏ వర్గాన్ని వదలకుం డా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని, ఇప్ప టి వరకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి పూర్తి గా అమలు చేయని ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు.

ఎన్నికల హామీలు అమలు చేయాలి

పెద్దపల్లి టౌన్,నవంబర్30: కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు డిమాండ్ చేశారు. పెద్దపల్లిలోని సీఐటీయూ కార్యాలయంలో శనివారం నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ముత్యంరావు మాట్లాడారు. జిల్లా కేంద్రంలోనే కార్మిక శాఖ అధికారిని నియమించాలన్నారు. రామగుండంలో ఈఎస్ఐ మల్టీ సూపర్ స్పెషాలిటీ దవాఖాన నిర్మించాలని డిమాం డ్ చేశారు. జిల్లా నెలకొల్పుతున్న పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, జిల్లా కేంద్రం ఏర్పాటై 8 యేండ్లు గడుస్తున్న కార్మిక శాఖ అధికారిని నియమించలేదని ఆవేదన చెందారు. జిల్లాకు వచ్చే సీఎం రేవంత్‌రెడ్డి పైన పేర్కొన్న డిమాండ్లు పరిష్కారించాలని కోరారు. ఇక్కడ నాయకులు భిక్షపతి, రామాచారి, నాగమణి, లక్ష్మారెడ్డి, రవీందర్, ఎండీ ఖాజా, వెంకటస్వామి పాల్గొన్నారు.

అనాథ పిల్లలు...'ఆత్మరక్షణ'లో పిడుగులు

పతకాలు సాధించిన విద్యార్థులు

కోల్‌సిటీ, నవంబర్ 30: చిన్నతనంలో విధి వంచితులైనా...వారిలో ఆత్మవిశ్వాసం మాత్రం చెదరడం లేదు. చదువుతోపాటు ఆత్మరక్షణ విద్యలో ఆరి తేరారు గోదావరిఖని గాంధీనగర్‌లో గల ఎండీహెచ్‌డబ్ల్యుఎస్ బాలల సంరక్షణ కేంద్రంలోని అనాథ పిల్లలు. ఈ ఆశ్రమ పిల్లలు కరాటేలో చిచ్చరపిడుగులై రాష్ట్ర, జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటుతున్నారు. ఆశ్రమ నిర్వాహకుడు పోచంపల్లి రాజయ్య వారిని ప్రోత్సహిస్తున్నారు. హూయాన్–చుంగ్–కుంగ్ ఫూ–మార్షల్ ఆర్ట్స్ మాస్టర్ రాజేశం పర్యవేక్షణలో శిక్షణ పొంది జాతీయ స్థాయి పోటీలలో రాణిస్తున్నారు. ఇటీవల 9వ జాతీయ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్ షిప్ కుంగ్ పూ కరాటే పోటీలు హనుమకొండలో కజామ్ స్పోర్ట్స్ కరాటే–కుంగ్‌పూ మార్షల్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి పోటీలు జరగగా, వివిధ రాష్ట్రాల నుంచి పలువురు కరాటే క్రీడాకారులు పాల్గొనగా, ఎండీహెచ్ డబ్ల్యూఎస్ ఆశ్రమం నుంచి జీ రామ్, జీ లక్ష్మణ్, ఎం.శ్యాంప్రసాద్‌లు పాల్గొని 2 గోల్డ్ మెడల్స్, ఒక సిల్వర్ మెడల్స్‌తోపాటు ప్రశంసా పత్రాలు సొంతం చేసుకున్నారు.

ఆడుకుంటూ.. అనంతలోకాలకు..

- ట్రాలీ ఢీకొని రెండేండ్ల చిన్నారి మృతి
- కదంబాపూర్‌లో విషాదం

రఫీనా(ఫైల్)

సుల్తానాబాద్ రూరల్, నవంబర్ 30: అప్పటి వరకు ఇంటి ముందర అల్లారు ముద్దుగా ఆడుకుంటున్న ఆ చిన్నారి.. బొలెరో ట్రాలీ ఢీకొనడంతో మృతి చెందిం ది. కండ్లముందే ఆడుకున్న బిడ్డ కానరాని లోకాలకు వెళ్లడంతో ఆ తల్లి బోరున విల పించింది. వివరాల్లోకి వెళ్తే.. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కదంబాపూర్ గ్రామానికి చెందిన రాజ్‌మహ్మద్–ఖరీదా(ఫరీదా) దంపతులకు ఒక కొడుకు, కూతురు ఉన్నారు. రాజ్‌మహ్మద్ ఉపాధి కోసం దుబాయ్ వెళ్లాడు. ఖరీదా ఇంటి వద్దే పిల్లలతో కలిసి ఉంటున్నది. శనివారం ఖరీదా ఇంటో పని చేస్తుం డగా, చిన్నారి రఫీనా(2) ఇంటి ముందు ఆడుకుంటున్నది. ఈ క్రమంలో వీరి ఇంటి దగ్గరలో ఉండే ఓ వ్యక్తి తనకు సంబంధం చిన బొలెరో ట్రాలీని గమనించకుండా వెనకకు తీస్తుండగా చిన్నారి రఫీనాపైకి ఎక్కింది. దీంతో చిన్నారి రఫీనా అక్కడికక్కడే మృతిచెందింది. పోస్టుమార్టం కోసం చిన్నారి మృతదేహాన్ని సుల్తానాబాద్ ప్రభుత్వ దవాఖానకు తలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ శ్రావణ్‌కుమార్ తెలిపారు. అప్పటివరకు ఆడుకుంటున్న చిన్నారి.. వాహనం కిందపడి మృతి చెందడంతో కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

సుల్తానాబాద్ నుంచి గట్టెపల్లికి వెళ్తుండగా శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఎలిగేడు మండలంలోని బుర్హాన్‌మియపేట్‌కు చెందిన గౌరు నిరంజన్ (35) శుక్రవారం రాత్రి గట్టెపల్లిలోని అత్తగారిఇంటికి బైక్‌పై వెళ్తుండగా రైల్వే అండర్ బ్రిడ్జి సమీపంలో ప్రమాదవశాత్తు కిందపడిపోవడంతో తలకు బలంగా దెబ్బ తగిలింది. 108లో దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యలోనే చనిపోయాడు. మృతుడికి భార్య సంధ్యారాణి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని సుల్తానాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు.

ఫుడ్ పాయిజన్లకు ప్రభుత్వానిదే బాధ్యత..

పెద్దపల్లి కమాన్, నవంబర్ 30 : ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల విద్యాలయాల్లో వరుసగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్లకు రాష్ట్ర ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాలని, విద్యార్థుల మరణాలు, అస్వస్థతకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. విద్యా సంస్థల్లో చోటు చేసుకుంటున్న ఫుడ్ పాయిజన్ల ఘటనలను నిరసిస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు మేరకు శనివారం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలను ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రీతమ్ ఆధ్వర్యంలో బంద్ చేయించారు. ఇక్కడ నాయకులు ఆర్నకొండ ఆదిత్య, అరవింద్, అభి, వంశీ, సాయి, తారణ కొండ సాయిరామ్, శ్రీవర్ధన్, రాజ్‌కుమార్, సంతోష్, శివ, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

శ్రీపాదకాలనీలో కార్డన్ సెర్చ్

మంథని, నవంబర్ 30: స్థానిక శ్రీపాద కాలనీలో పోలీసులు శనివారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. సీఐ రాజు, మంథని, రామగిరి, ముత్తారం ఎస్ఐలు రమేష్, చంద్రకుమార్, నరేశ్ కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీపాద కాలనీలోని బైక్‌ల పత్రాలను పరిశీలించడంతో పాటు పత్రాలు సరిగ్గా లేని ద్విచక్ర వాహనాలను గుర్తించి జరిమానా విధించారు. అంతే కాక వార్డులో నివసించే వారితో ప్రత్యేకంగా వారు మాట్లాడి వారి జీవనోపాధి వివరాలను అడిగి తెలుసుకున్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్లా లని సూచించారు. మైనర్లకు ద్విచక్ర వాహనాలిస్తే వాహనాలు ఇచ్చిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. సైబర్ నేరస్తులు ప్రలోభాలకు గురి చేస్తే 1930కు కాల్ చేయాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

మాట్లాడుతున్న టీబీజేకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి

స్ట్రక్చర్ మీటింగ్‌లో చర్చకు రాని 'మేనిఫెస్టో'

టీబీజేకేఎస్ నేత మిర్యాల రాజిరెడ్డి

గోదావరిఖని, నవంబర్ 30: గత నెల 28న జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ కార్మికుల సమస్యలపై పేర్కొన్న 47 అంశాలు మేనిఫెస్టోలో పెడితే కనీసం ఒక్క అంశం కూడా చర్చకు రాలేదని టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి పేర్కొన్నారు. టీబీజీకేఎస్ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడారు. కమిటీ పేరుతో కాలయాపన తప్ప ఈ సమావేశంతో కార్మికులతో ఒరిగిందేమి లేదన్నారు. ఎన్1 అంశం ఆడిట్ బోర్డులో అనుమతితో స్పష్టత లేకుండా పోయిందన్నారు. గతంలో డిసెంబర్ 2022న జరిగిన సమ్మెలో మారుపేర్ల సమస్యపై అవగాహన కుదిరినా అమలు చేయించకపోవడం, ఎంసెట్ 2000 రూప్ ర్యాంకు వారికి ఇచ్చే స్కాలర్‌షిప్ రూ.8వేల ర్యాంకు వారికి పెంచడం వలన ఒకరిద్దరికి మాత్రమే లాభం జరుగుతున్నది తప్ప ఉపయోగం లేదన్నారు. ఎంఈటీలు డిస్మిస్ అయిన వారికి ఉద్యోగాల విషయంలో స్పష్టత లేదన్నారు. ఈపీ ఆపరేటర్ల ప్రమోషన్లపై స్పష్టత లేదని, కార్మికుల అన్‌ఫిట్ హామీపై మాట్లాడకపోవడం, కార్మికుడికి 250 గజాల భూమి, రూ. 20లక్షల ఇంటి రుణం ఎక్కడని ప్రశ్నించారు. గుర్తింపు సంఘం గా గెలిచి ఏడాది గడిచిన ఇప్పటి వరకు ఏ ఒక్క సమస్యపై స్పష్టత లేకుండా, కేవలం ఏడాదికి కోట్ల రూపాయల చందాలను కార్మికుల నుంచి వసూలుతోనే పబ్బం గడుతుపుతున్నదని ఆరోపించారు. యూనియన్ ఆర్జీ–1 ఉపాధ్యక్షుడు వడ్డెపల్లి శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి, నూనె కొమురయ్య, పర్లపల్లి రవి, ఎల్ వెంకటేశ్, చెల్పూరి సతీశ్, ఎం రాజేశం, అంజ య్య, జనగామ మల్లేశ్, పులిపాక శంకర్, రోడ్డు సంపత్, బొగ్గుల సాయి, లక్ష్మణ్, తిరుపతి, రవీందర్, సాయి చరణ్, కొయ్యడ రమేశ్, మీస రాజు, ప్రదీప్, భాస్కర్, మల్లారెడ్డి ఉన్నారు.

రిటైర్డ్ కార్మికుడికి సన్మానం

గోదావరిఖని, నవంబర్ 30: రామగుండం డివిజన్ 1 పరిధి సీఎస్పీలో పనిచేస్తున్న ఆరెల్లి మల్లేశం కార్మికుడు శనివారం ఉద్యోగ విరమణ పొందగా, అధికారులు, తోటి కార్మికులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ మేరకు సీఎస్పీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మల్లేశం దంపతులను ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఇక్కడ మల్లేశం కుటుంబ సభ్యులు రాజ్‌కుమార్, స్వప్న, శ్రీకాంత్, స్వప్న, ప్రశాంత్, తదితరులు ఉన్నారు.

జాతీయస్థాయి పోటీలకు గాయత్రి విద్యార్థులు

విద్యార్థులను అభినందిస్తున్న అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ

పెద్దపల్లి కమాన్, నవంబర్ 30 : సెస్టోబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ నెల 20న జగిత్యాలలో నిర్వహించిన సెలక్షన్స్ ట్రయల్స్‌లో పెద్దపల్లి గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు ప్రతిభ చూపి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పంజాబ్‌లో ఈనెల 6,7,8 తేదీల్లో నిర్వహించనున్న పోటీల్లో అల్లెంకి మహాలక్ష్మి, కర్ర రుహిక, భూక్యా గీతిక, పెద్ది వెంకట్ మాధవ్, అచ్చ లాస్య ప్రియ, భూక్యా నందిని జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ అరుణశ్రీ విద్యార్థులను అభినందించారు. ఇక్కడ గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

తల్లీకొడుకు ఒకటే క్లాస్..

పెద్దపల్లి ప్రభుత్వ ఐటీఐలో ఒకే తరగతి గదిలో అభ్యసిస్తున్న తల్లీకొడుకు

కమాన్‌పూర్, నవంబర్ 30: కుటుంబ సమస్యలు, పెళ్లి, ఇతర కారణాలతో కొందరు మహిళలు మధ్యలోనే చదువును ఆపివేస్తుంటారు. కుటుంబసభ్యుల ప్రోత్సాహం కొందరు మళ్లీ విద్యాభ్యాసం చేస్తుంటారు. వారు తమ పిల్లలతో కలిసి పరీక్షలు రాసిన సందర్భాలున్నాయి. అయితే తల్లీకొడుకు ఇద్దరు ఒకే తరగతి గదిలో.. ఒకే కోర్సులో చదువుకుంటున్న అరుదైన సంఘటన పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన జక్కుల అలియాస్ గాండ్ల స్వర్ణలతకు అదే గ్రామానికి చెందిన గాండ్ల లక్ష్మణ్‌తో 2003లో వివాహమైంది. అంతకుముందు స్వర్ణలత ఇంటర్మీడియెట్ చదివింది. వివాహమైన ఏడాది అనంతరం 2005లో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా గోదావరిఖనిలో డిగ్రీ ఫస్టియర్ పూర్తి చేయగా, అనివార్య కారణాలతో మళ్లీ 2010–11, 2011–12లో డిగ్రీ ద్వితీయ, తృతీయ సంవత్సరం పూర్తి చేసింది. అనంతరం పీజీ (ఎమ్మెస్సీ మ్యాథ్స్) కూడా చేసింది. ఈ క్రమంలో ఇంటర్మీడియెట్ పూర్తి చేసిన తన కొడుకు రోషణ్ పెద్దపల్లి ఐటీఐలో ఒకే సంవత్సరం కాలపరిమితి గల కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ కోర్సులో దరఖాస్తు చేసుకున్నాడు. తల్లి స్వర్ణలతకు కూడా ఆ కోర్సుపై ఆసక్తితో అదే కళాశాలలో చేరింది. దీంతో తల్లీకొడుకు రోజు ఒకే తరగతి గదిలో కూర్చొని ఒకే కోర్సును అభ్యసిస్తున్నారు. ప్రతిరోజూ కొడుకుతో కలిసి కాలేజీకి వెళ్లడం, తన కొడుకు వయసున్న పిల్లలతో కలిసి ఒకే తరగతి గదిలో చదువుకోవడం గర్వంగా ఉందని స్వర్ణలత చెప్పారు. తల్లిదండ్రులు చంద్రమ్మ–మల్లయ్య, భర్త లక్ష్మణ్ ప్రోత్సాహంతో పెండ్లయిన తర్వాత కూడా విద్యాభ్యాసం చేస్తున్నానని ఆమె తెలిపారు. ఎవరికీ కన్న తల్లితో కలిసి విద్యాభ్యాసం చేసే అవకాశం దక్కదు.. తనకు అలాంటి అరుదైన అవకాశం వచ్చినందుకు చాలా సంతోషంగా ఉన్నదని రోషన్ చెప్పాడు.

కృష్ణవేణిలో వైజ్ఞానిక ప్రదర్శన

రామగిరి, నవంబర్ 30: కల్వచర్లలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో శనివారం వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. పిల్లల్లోని సృజనాత్మకతను వెలికితీసేందుకు పాఠశాల ముందు వరుసలో ఉంటుందని కరస్పాండెట్ తిరుపతి రెడ్డి, హెచ్ఎం బర్ల శ్రీనివాస్ తెలిపారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలను ఆసక్తిగా తిలకించారు. డైరెక్టర్లు శ్రీధర్‌బాబు, అనిల్‌కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మైడిపల్లి లింగాపురం శాఖ
జ్యోతి నగర్, FCI క్రాస్, NTPC, రామగుండం, పెద్దపల్లి జిల్లా, తెలంగాణ రాష్ట్రం.

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
(రూల్ 8 (6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం అమ్మకం ప్రకటన.

రుణగ్రహీత: 1. శ్రీ పెంచికల రవీందర్ తండ్రి మల్లయ్య, ఇం.నెం.18–4–47/1, మారుతినగర్, గోదావరిఖని, పెద్దపల్లి జిల్లా–505209, ఫోన్ నెం.9989869777, 7386507777, **సహ–దరఖాస్తుదారు: శ్రీమతి పెంచికల రమ్య భర్త పెంచికల రవీందర్,** ఇం.నెం.18–4–47/1, మారుతినగర్, గోదావరిఖని, పెద్దపల్లి జిల్లా–505209, ఫోన్ నెం.9989869777, **హామీదారు: శ్రీ మడికొండ శంకర్ తండ్రి మల్లయ్య,** ఇం.నెం.18–4–69, సాగర వీధి, గోదావరిఖని, పెద్దపల్లి జిల్లా–505209, ఫోన్ నెం.9849108725, **హామీదారు: శ్రీ నీలపు అసిరిబాపు తండ్రి కుర్మయ్య,** డి.నెం.డి–892, హనుమాన్ నగర్, గోదావరిఖని, పెద్దపల్లి జిల్లా–505209, ఫోన్ నెం.9032741956 వారి నుండి సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, M L పురం శాఖ**కు బకాయి **27-11-2024** నాటికి **రూ. 14,32,619.11** (పద్నాలుగు లక్షల ముప్పై రెండు వేల ఆరు వందల పందొమ్మిది రూపాయల పదకొండు పైసలు మాత్రమే) ప్లస్ వడ్డీ మరియు చార్జీలను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/చార్జ్ చేయబడిన, **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, M L పురం శాఖ** (సెక్యూర్డ్ క్రెడిటార్) యొక్క అధీకృత అధికారిచే లాంఛనప్రాయ స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన **29-11-2024**న విక్రయించబడుతుందని ముఖ్యంగా రుణగ్రహీత/లు మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

రిజర్వు ధర: రూ. 65,00,000/- బయానా: రూ.6,50,000/- బిడ్ పెంపుదల: రూ.70,000/-

ఇ–వేలం తేది మరియు సమయం: 31-12-2024న మ॥ 12.00 గం. నుండి సా॥ 05.00 గం. వరకు (10 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపులతో) ఇ–వేలం వెబ్‌సైట్: https://ebkray.in, బయానా దాఖలుకు చివరి తేది ప్రారంభ తేదీన లేదా ఆలోగా.

స్థిరాస్తి వివరణ: 1) ఎల్కలపల్లి గేట్, లక్ష్మీపురం లొకాలిటీ, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ వద్ద గల, సర్వే నెం.121/బిలో ఆర్‌సిసి రూఫ్డ్ ఇం.నెం.21–4–174/1, విస్తీర్ణం 1210.00 చ.గజాలు. 2) రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.2202/2012, డాక్యుమెంట్ తేది: 17.04.2012. 3) ప్రదేశం మరియు **సరిహద్దులు: తూర్పు:** పెంచికల రమ్య ఖాళీ ప్లాట్, **పడమర:** ఇ.పి. గేట్ నుండి ఎలకలపల్లి రోడ్, **ఉత్తరం:** 15 అ.వెడల్పు స్వంత దారి, **దక్షిణం:** మెట్టు అప్పి రెడ్డి ఖాళీ ప్రదేశం.

అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా **www.unionbankofindia.co.in** లేదా ఆన్‌లైన్ ఇ–వేలం పోర్టల్ **https://ebkray.in**లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి.

ప్రదేశం: గోదావరిఖని
తేది: 30-11-2024
చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

అంగన్‌వాడీ కేంద్రంలో అక్రమాలపై ఫిర్యాదు

కోల్‌సిటీ, నవంబర్ 30: గోదావరిఖని విఠల్‌నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రం–4లో అక్రమాలు జరిగాయని అదే సెంటర్‌కు చెందిన హెల్పర్ జగదీశ్వరి ఆరోపించింది. ఈమేరకు కలెక్టర్‌తో పాటు జిల్లా సంక్షేమాధికారి, స్థానిక సీడీపీవోలకు ఫిర్యాదు చేసింది. తాను గత 12 ఏళ్లుగా హెల్పర్‌గా పని చేస్తున్న అంగన్‌వాడీ కేంద్రంలో ఇటీవల టీచర్ పోస్టు ఖాళీ అయిందనీ, నిబంధనల ప్రకారం అక్కడ హెల్పర్‌గా పని చేస్తున్న తనను కాదనీ, మార్కండేయ కాలనీకి చెందిన మరో హెల్పర్‌గా టీచర్‌గా ఇక్కడ ఉద్యోగం కల్పించడంలో అవకతవకలు జరిగినట్లు ఆరోపించింది. స్థానికంగా 30 యేళ్లుగా నివాసం ఉండటమే గాకుండా 12 ఏళ్లుగా హెల్పర్‌గా పని చేస్తున్న తనకు పదో తరగతి అర్హత ఉందనీ, అదే సెంటర్‌లో తనకు టీచర్‌గా పదోన్నతి ఇవ్వాల్సి ఉందనీ, లేదంటే మరో సెంటర్ టీచర్‌ను ఇక్కడకు బదిలీ చేయాల్సి ఉందన్నారు. మార్కం డేయ కాలనీకి చెందిన సదరు మహిళ విఠల్‌నగర్‌లో ఉంటున్నట్లు తప్పుడు నివాస పత్రాలు సృష్టించిందని పేర్కొన్నారు. ఈవిషయమై స్థానిక సీడీపీఓ అలేఖ్యను వివరణ కోరగా, విఠల్‌నగర్ హెల్పర్‌కు వయసు అర్హత లేదనీ, అందువల్ల పై అధికారుల ఆదేశాల మేరకే మరో సెంటర్‌కు చెందిన హెల్పర్‌కు పదోన్నతి కల్పించినట్లు తెలిపారు. కాగా, ఈ నియామకంపై ఇతర సెంటర్ల టీచర్లు కూడా ఆరోపణలు వ్యక్తం చేయడం చర్చనీయాంశంగా మారింది.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌కు ట్రినిటి విద్యార్థులు..

పెద్దపల్లి కమాన్, నవంబర్ 30 : జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పెద్దపల్లి ట్రినిటి ప్రైమరీ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. వివిధ విభాగాల్లో ఎ. జాస్విత, కే ఆశ్రిత, హెచ్‌డీ సహస్ర, డీ సాయికృతిక్, కే మణిచంద్, హెచ్ అశ్వంత్‌రెడ్డి ఆదివారం మంచిర్యాలలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని వివరించారు. శనివారం ప్రైమరీ స్కూల్‌లో విద్యార్థులను మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ మమతారెడ్డి అభినందించారు. ఇక్కడ ప్రిన్సిపాల్ డీఎస్ కుమార్, పీఈటీలు షఫీ, సంజీవ్ ఉన్నారు.

42మందికి పర్మినెంటు ఆర్డర్లు

పాలకుర్తి,నవంబర్30: బసంత్‌నగర్ కేశోరాం సిమెంట్ కర్మాగారంలో 42 మంది బేసిక్ కార్మికులకు శనివారం యూనియన్ అధ్యక్షుడు బయ్యాపుమనోహర్‌రెడ్డి, హెచ్‌ఆర్ వైస్‌ప్రెసిడెంట్ పార్థసారథి పర్మినెంటు ఉద్యోగం ఆర్డర్లు జారీచేశారు. సుదీర్ఘకాలంలో కేశోరాం కాంట్రాక్టు కార్మికులుగా పనిచేసిన పలువురు కార్మికులకు అర్హత, సీనియార్టీని బట్టి పర్మినెంటు ఆర్డర్లు ఇస్తున్నట్లు యూనియన్ అధ్యక్షుడు పేర్కొన్నారు. పర్మినెంటు ఉద్యోగులుగా గుర్తించి, ఆర్డర్లు ఇచ్చినందుకు కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు.

సీఎం పర్యటనకు ఏర్పాట్లు చేయాలి

పెద్దపల్లి, నవంబర్30: జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటనకు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై శనివారం అదనపు కలెక్టర్లు దాసరి వేణు, అరుణ శ్రీతో కలిసి కలెక్టర్ సంబంధిత అధికారులతో సమావేశమయ్యారు. ఈ నెల 4న ముఖ్యమంత్రి పర్యటనకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జిల్లాలో రోడ్లు భవనాల శాఖ ద్వారా రూ. 266 కోట్లు, పంచాయతీ రాజ్ శాఖ ద్వారా రూ. 66 కోట్లతో రోడ్డు నిర్మాణ పనులు, రూ. 10 కోట్లతో వెహికల్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులు, రూ. 26 కోట్లతో నర్సింగ్ కళాశాల పనులు, రూ. 10 కోట్లతో శాతవాహన కళాశాల అకాడమిక్ బ్లాక్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఉంటాయని వెల్లడించారు. సమావేశంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పరామర్శ

ముత్తారం, నవంబర్ 30 : పారుపల్లికి చెందిన బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు నీరటి రవి కుమారుడు అభిలాష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. బాధితుడిని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. ఇక్కడ పార్టీ మండల అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి, మాజీ ఎంపీపీలు జక్కుల ముత్తయ్య, అత్తే చంద్రమౌళి, మాజీ సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజీరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాడి రవీందర్ రావు, మాజీ సర్పంచ్ లు నూనే కుమార్ , గాదం స్రవంతి శ్రీనివాస్, ఎర్రం శారద సదానందం, ఉప్పు సుగుణ శ్రీనివాస్ , సింగిల్ విండో డైరెక్టర్లు పోతుపెద్ది రమణారెడ్డి, గిరి విరేందర్ , మాజీ ఏఎంసీ డైరెక్టర్లు నాంసాని సమ్మ య్య, కూరాకుల ఓదెలు, ఓడ్నాల రాజు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు చల్ల సమ్మయ్య, గ్రామా శాఖ అధ్యక్షులు నరెడ్ల రమేష్ , అలువోజు రవీందర్ , మాదాసి రమేష్ , వెంకట్ రెడ్డి, నాయకులు పాపారావు, శేర్ స్వామి, చిగురు విద్యాసాగర్ , తిత్తుల శ్రీనివాస్ , బియ్యాని రాజు, దాసరి దామోదర్ ఉన్నారు.